# విద్యార్థుల భాగస్వామ్యంతో నగరంలో కమ్యునిటీ పోలీసింగ్‌లో భాగంగా "స్టూడెంట్ పోలీస్ క్యాడెట్"కు శ్రీకారం

నూతన అమరావతి రాజధానిలో భాగమైన విజయవాడ నగరంలో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జీవించేందుకు, శాంతి భద్రతలు పరిరక్షించి, విజయవాడను సురక్షిత మరియు నేర రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అలాగే ప్రజలకు ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా చేయడానికి పలు సంస్కరణలు శాఖాపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా ముందుకు వెళ్ళడం జరుగుతోంది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించి ప్రజలకు భద్రతా భావం, భద్రతాపరమైన హామీ లేకపోతే ఏ నిరంతర అభివృద్ధి ఉండదు. సమాజాన్ని భాగస్వాములుగా చేసుకుంటే ఆక్కడ సమర్ధత మెరుగుపడుతుంది. అలాగే పోలీసు శాఖ మరిన్ని సేవలు అందిచేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరం. ప్రజల సహకారంతో ఎన్నో విజయాలను సాధించవచ్చు. కమ్యూనిటీ పోలీసింగ్ వలన చట్టాలు అమలు, చట్ట పరిరక్షణలో పరస్పర అవగాహన మరియు సహకారం వలన పౌరుల్లో భద్రా భావాన్ని మరియు పోలీసు శాఖపై నమ్మకాన్ని నిర్మించేందుకు వీలుకలుగుతుంది. అలాగే నేర స్థాయిని తగ్గించడంతో పాటు ప్రజల మధ్య భాగస్వామ్యాన్ని, ఏకాభిప్రాయాన్ని ఏర్పరుస్తాయి. ప్రజలు మరియు పోలీసుల భాగస్వామ్యంతో కేరళ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కమ్యునిటీ పోలీసింగ్ అనేక సంఘటనలకు సంబంధించి నిశ్శబ్ధ విప్లవంగా మారి మెరుగైన పురోగతి సాధించింది.

ఈ నేపథ్యంలో నగరంలో ప్రజలకు పోలీసు శాఖ ద్వారా మరిన్ని సేవలు అందించేందుకు సమాజంలో విద్యార్ధులను భాగస్వాములుగా చేయడం ద్వారా నగరంలో కమ్యునిటీ పోలీసింగ్‌లో భాగంగా ఎస్‌పీసీ (స్టూడెంట్ పోలీస్ క్యాడెట్)ను ఏర్పాటు చేయడానికి సంకల్పించడం జరిగింది.

సమాజంలో అధిక శాతం మంది యువత మరియు విద్యార్థులే ఉన్నారు. నేటి యువతే భవిష్యత్ దిశా నిర్ధేశకులు అనే నినాదాన్ని పరిగణలోకి తీసుకుని విద్యార్ధులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు, విద్యార్థి దశ నుండి నైతిక విలువలు పెంపొందించి, సమాజంపై అవగాహన కల్పిండమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠ శాలల విద్యార్ధులను కమ్యునిటీ పోలీసింగ్‌లో భాగస్వాములను చేస్తూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. తద్వారా విద్యార్ధులు ఉత్తమ విలువలు, ఉన్నత ప్రమాణాలతో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఉపయోగపడేందుకు ఆస్కారం ఏర్పడటంతో పాటు సామాజిక మార్పు వస్తుంది. అలాగే పాఠశాల దశ నుంచే క్రమశిక్షణ, భద్రత, సహనం, సానుభూతి, పెద్దల పట్ల గౌరవం, ట్రాఫిక్‌పై అవగాహన వంటి లక్షణాలు వారిలో పెంపొందుతాయి.

*(మిగతా 2వ పేజీలో ...)*

## ☆ ఎస్.పీ.సీ. (స్టూడెంట్ పోలీస్ క్యాడెట్)

<u>విధానాలు – ప్రయోజనాలు :</u>

- ➪ ముందుగా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని 10 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి, ప్రతి పాఠశాలలో 30 మంది విద్యార్థుల చొప్పున కేడెట్లుగా ఎంపిక చేయడం జరిగింది.

- ➪ సంబంధిత పాఠశాలలకు కంప్యూటర్, ట్రాఫిక్ నిర్వహణ కిట్, ఎల్ఈడీ తెర, ఓవర్‌హెడ్ ప్రొజెక్టర్ తదితర పరికరాలను అందజేయడం జరిగింది.

- ➪ ప్రతి నెల ఎస్‌పీసీలోని అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతోంది.

- ➪ ఇందులో చేరిన విద్యార్థులకు రెండేళ్ళ పాటు శిక్షణ అందించి, అనంతరం వీరికి దృవపత్రాలను అందజేయడం జరుగుతుంది.

- ➪ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ పొందిన ట్రైనర్లు వాలంటీర్లకు శిక్షణ అందిస్తారు. అనంతరం ఎంపిక చేసిన విద్యార్థులకు వాలంటీర్లు స్వచ్ఛందంగా తర్ఫీదునందిస్తారు. (వాలంటీర్లలో పదవీ విరమణ చేసిన మరియు సర్వీసులో ఉన్న పోలీసులు, న్యాయ వాదులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు)

- ➪ వాలంటీర్లు నెలలో ఒక విడత తరగతులను నిర్వహించడం ద్వారా ఎంపిక కాబడిన విద్యార్థులకు నేర నియంత్రణ, సామాజిక పోలీసింగ్, రోడ్డు భద్రత, అవగాహన, సాంఘిక దురాచారాలపై పోరాటం, మహిళలు, చిన్నారుల భద్రత, అవినీతిపై పోరాటం, ఉన్నత విలువలు, ఉత్తమ ప్రమాణాలు, నీతి న్యాయం, సహనం, సమాజిక దృక్పథం, బృందం యొక్క స్ఫూర్తి, క్రమశిక్షణ తదితర వివిధ అంశాల గురించి భోధించడం జరుగుతుంది.

- ➪ అవగాహనను తెలుసుకునేందుకు బోధించే అంశాలపై క్షేత్ర స్థాయి పరిశీలనకు అవకాశం కల్పించడంతో పాటు, వారి ప్రతి అంశాన్ని నేర్చుకుని ప్రత్యక్షంగా పరిశీలించేలా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

- ➪ ఈ క్రమంలో విద్యార్థులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్ళి అక్కడ పోలీస్‌స్టేషన్ పనితీరు, విధి విధానాలు అలాగే రోడ్లపైకి తీసుకువెళ్ళి ట్రాఫిక్ అంశాల గురించి అవగాహన కలిగించి పోలీసులతో కలసి విధులు నిర్వహించేలా అవకాశం కల్పించడం జరుగుతుంది.

---xx---